అర్జీదారుల సమస్యలపై తక్షణమే స్పందించాలి

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా నలుమూలల నుండి వ్యయ ప్రయాసలు ఓర్చి.. జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలపై.. అధికారులు తక్షణమే స్పందించి.. విచారించి పరిష్కార మార్గాలను చుపాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని గ్రీవిన్స్ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తో పాటు -5లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 23, జులై 2024 8 పేజీలు

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో...

అగ్నిప్రమాదం

- భూముల రికార్డులు దగ్ధం చేశారని ఆరోపణలు
- ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం
- ఫైళ్లు దగ్ధం కావడంపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అగ్నిప్రమాదం పై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

-వార్తలు మెయిన్‌లో

మదనపల్లెకు ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్న డీజీపీ, సిఐడి ఛీఫ్

అగ్ని ప్రమాదం పై పలు అనుమానాలున్నాయి

రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు

అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తాం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ఫైళ్ల దగ్ధంపై విచారణ జరిపిస్తాం

బాధ్యులపై కఠిన చర్యలు :మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లు దగ్ధం కావడానికి గల కారణాలు తెలుసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సత్వర విచారణ జరిపి రెవెన్యూ రికార్డుల దగ్ధం వెనుక ఎవరి హస్తం ఉందో గుర్తించాలన్నారు. ఈ ఘటనలో వైకాపా నేతల హస్తం ఉన్నట్లు పలు అనుమానాలు ఉన్నాయన్నారు. మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం భూ దందాలకు పాల్పడిన విషయం తెలిసిందే, వారి అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చే సమయంలో రికార్డులు దగ్ధం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఐఏఎస్ అధికారిని సబ్ కలెక్టర్‌గా నియమించడంతోనే దుండగులు ఈ దురాగతానికీ పాల్పడ్డారు. రికార్డులు దగ్ధం కావడానికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. వైకాపా నేతల భూ అక్రమాలను వెలికి తీసి గత ప్రభుత్వ పాలకులు చేసిన అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో ముఖ్యంగా కీలకమైన తపాలా విభాగం, 22(ఎ) విభాగంలో రికార్డులు కాలి బూడిద అయ్యాయి. 22(ఎ) విభాగంలో గౌతమ్ తేజ్ అనే అధికారి ఆదివారం రాత్రి 11 గంటల వరకు -5లో

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కడప : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) శ్రీ లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ శ్రీ జి. వెంకట రాముడు గారు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) -5లో

ఆశాలపై కక్ష సాధింపు చర్యలు

మానుకోవాలి

ఆశాలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిణి డిమాండ్

-5లో

పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణ పరిధిలోని మైదుకూరు రోడ్డు ఎన్ఎంఎస్ కళ్యాణ మండపం పరిసర ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ల మేరకు సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం మున్సిపల్ అధికారులతో కలిసి బద్వేల్ పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ ఎన్ఎంఎస్ కళ్యాణమండపం పరిసర ప్రాంతాల్లో మద్యపానం సేవించకుండా ఉండాలనీ ఒక సంకేతాన్ని తెలియజేస్తూ ప్రాంతాన్ని క్లీన్ అండ్ గ్రీన్ చేసే విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బద్వేల్ పట్టణంలో ఖాళీ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తూ శాంతిభద్రత లకు విగాతం కలిగించేలా ఎవరు ప్రవర్తించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పౌరుడు సమాజంలో బాధ్యతగా మెలిగి వ్యసనాలకు దూరంగా ఉండి శాంతి భద్రతలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తకుల సంఘం అధ్యక్షుడు సుబ్బారావు మున్సిపాలిటీ అధికారులు బద్వేల్ పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

వసతి గృహాలల్లో సమస్యలు పరిష్కరించేందుకే సర్వేలు : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - రాజంపేట: వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సర్వేలు చేపట్టడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి బాలసుబ్రమణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో వసతులు మరియు విద్యార్థి సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని రాజంపేట పట్టణం పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలురు కళాశాల హాస్టల్లో సందర్శించి విద్యార్థుల సమస్యల ను మరియు అక్కడి వసతులు ఎలా ఉన్నాయని సర్వే చేయడం జరి గిందన్నారు. ప్రధానంగా వసతి గృహాలలో ఉన్నటువంటి సమస్యలైన పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మెటిక్ చార్జీలను విడుదల చేసి నెలకి 2500 కి పెంచాలని,ఖాళీగా ఉన్న వార్డెన్ మరియు కమాటి పోస్టు భర్తీ చేయాలన్నారు.బాలికలకు శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని, హాస్టల్ కి పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మించాలన్నారు. హాస్టల్లో అభివృద్ధి కొరకు ప్రత్యేక బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని, హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ఇవ్వాలన్నారు.విద్యార్థులకు సన్న బియ్యం కలిగిన భోజనం పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యార్థుల కు అనుగుణంగా మెనూను తయారు చేయాలన్నారు. వీటన్నిటి సమస్యలు పరిష్కారా నికి ఆగస్టు 6 వ తేదీన రాజంపేటలోని సబ్ కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

రక్తదానం పుణ్యకార్యం

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నటువంటి రక్త వారోత్సవాల్లో మూడవరోజు మన కడప పాత బస్టాండ్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంగస్వామి మాట్లాడుతూ రక్తం ఏ ప్రయోగశాలలో తయార వ్వనిది కాబట్టి అది కేవలం ఒక మనిషి మాత్రమే దానం చేయగలి గింది కాబట్టి రక్తదానం ఒక దైవ కార్యంగా భావించి రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా విచ్చేసిన వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న యువతను చూసి స్ఫూర్తి పొందాలని ఇలాంటి పుణ్యకార్యంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకి పేరుపేరునా అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. ఈ రక్త వారోత్సవాల్లో భాగంగా రక్తదానం చేసిన వారికి రక్తదానం చేయబోతున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని మదర్ థెరిసా చారిటబుల్ వ్యవస్థాపకుడు జూటూరు విజయ్ కుమార్ మరియు జేబీవీఎస్ వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సిబ్బంది, సిఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సునీల్ జయంత్, ప్రసాద్, ఈశ్వరయ్య నాగమల్లారెడ్డి 25 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

భవన కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామని కేంద్ర భవన నిర్మాణ మండలి సలహా చైర్మన్ శ్రీనివాసులు నాయుడు కోరారు.కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ళే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 30 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా అనేక మంది కార్మికులు రిజిస్ట్రేషన్ చేసుకోలేదన్నారు. రిజిస్ట్రేష న్ చేసుకోక పోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఇటు వంటి తరుణంలో కార్మికులు సత్వరమే స్పందిం చి వీలైనంత తొందరగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల న్నారు. అలాగే చాలా వరకు భవన నిర్మాణ కార్మికులు క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టడం జరుగుతోం దన్నా రు. భవన నిర్మాణ కార్మికుల నిధులు గత ప్రభుత్వం వాడుకుందని, ఈ విషయంగా కార్మిలకు కూటమి ప్రభుత్వంలో న్యా యం జరుగుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో ఆత్మహత్య చేసుకున్న కార్మికులకు న్యాయం చేస్తామని ఇప్పటికే ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారన్నారు. జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి జరుగుతోం దన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సమ యానికి పార్టీ మరింత పుంజుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ జిల్లా అధ్యక్షులు యల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, హరీష్ పలువురు బీజేపీ నేతలు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-కడప : అట్లూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీల ప్రజలు,కార్యకర్తలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ యువ నాయకుడు రితీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు. సూర్య నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ,సోమవారం వేములూరు గ్రామంలో వారి సొంత నివాసం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఉమ్మడి తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ ,కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మండలం లోని ప్రజలు కార్యకర్తల ఏమన్నా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని రితీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం పలువురు కార్యకర్తలు తమ తమ సమస్యలను సూర్య నారాయణ రెడ్డికి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి, మండల క్రియా శీల నాయకులు రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి, కువైట్ ఎన్నారై యువ నాయకుడు పాలకొండు,రాజశేఖర్ రెడ్డి, అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డి, ఉపతి. రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకీ రుషికేశవ, యువ నాయకుడు మాచునూరు. మీనాక్షి రెడ్డి, కొల్లు. వెంకట సుబ్బారెడ్డి, రొండ. చంద్రశేఖర్ రెడ్డి,గురు ప్రసాద్ రెడ్డి, పిల్లేటి భాస్కర్ రెడ్డి, సురా గంగిరెడ్డి, రాజారెడ్డి ,గోపాల్ రెడ్డి , పొత్తపి. నరసింహ, ఈశ్వర్ రెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఆర్టీసీ

అవస్థలు పడుతున్న ప్రయాణికుల,ఏ ఉద్యోగస్తులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మైదుకూరు ఏపీ ఆర్టీసీ సర్వీసు బస్సులను బ్రహ్మంగారి మఠానికి ఉదయం తెల్లవారు జామున 5.30 నిమిషాలకు బ్రహ్మంగారిమఠం నుండి మైదుకూరుకి తిరిగి వెళుతుంది. అక్కడ నుండి 5: 30 నిమిషాలకు బ్రహ్మంగారి మఠంనికి బయలుదేరి వస్తుంది. ఏడు గంటలకు ఉద్యోగస్తులు విద్యార్థులు వ్యాపారవేత్తలు తమ పనులు నిమిత్తం ఏడు గంటల బస్సు కోసం మఠం సర్కిల్లో ఎదురుచూడడం జరుగుతుంది. కానీ డిపో మేనేజర్ సమయాన్ని మార్చేసి ఉదయం తెల్లవారు జాము వచ్చే సర్వీసును అక్కడ 6.30 బయలుదేరి 7 గంటలకు బ్రహ్మంగారిమఠానికి చేరుకుంటుంది. అయితే తిరిగి అక్కడ నుండి 7:10కి బ్రహ్మంగారి మఠానికి మరో బస్సు బయలుదేరి రావడం జరుగుతుంది. సమయపాలనను పాటించే విధంగా అధికారులు చూడాలని 10 నిమిషాల్లో రెండు బస్సులను వేయడం కొంత ఇబ్బందిగా మారుతుందని ఉదయం 5:30 కు బ్రహ్మంగారి మఠానికి వచ్చే సర్వీస్ ను అదే కంటిన్యూ చేయాలని రాత్రి వేళలో 9:15కు మైదుకూరు నుండి బ్రహ్మంగారి మఠానికి వచ్చే సర్వేలను కంటిన్యూ చేయాలన్నారు. 8:30 కు అక్కడ బయలుదేరడం బయట ప్రాంతాలకు పోయి తిరిగి వచ్చేవరకు బస్సు లేకపోవడం ఇబ్బందిగా మారుతుందని నిత్యం బ్రహ్మంగారిమఠానికి ఇతర ప్రాంతాల నుండి యాత్రికులు భక్తులు వస్తుంటారని ఎనిమిది, 8.30 నిమిషాలు దాటితే సర్వీస్ బస్సులు ఉండకపోవడం యాత్రికులు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని అధికారులు సమయపాలన పాటించే విధంగా చూడాలని అటు గ్రామస్తులు, ఉద్యోగస్తులు, యాత్రికలు కోరుతున్నారు.

నేటి నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంగా జూలై నెల 23 తేదీ నుండి ఖరీఫ్ సీజన్ మొత్తం అనగా సెప్టెంబర్ నెలాఖరు వరకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో క్షేత్ర స్థాయి లో పంట పొలాల పరిశీలన, తదుపరి రైతులతో ముఖాముఖి ఉంటుంది. క్షేత్ర స్థాయి లో సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేసి రైతులకు సాంకేతిక సలహాలు ఇవ్వడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. వారం లో ప్రతి మంగళ, బుధ వారాల్లో ఈ విస్తరణ కార్యక్రమం ఉంటుంది. ఇందులో రైతు సేవా కేంద్ర సహాయకులు మరియు మండల వ్యవసాయాధికారి పాల్గొంటారు. జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ ఉంటుంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు,జిల్లా వనరుల కేంద్రం అధికారులూ కూడా అవసరం మేరకు పాల్గొంటారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ వారు పర్యవేక్షణ ఉంటుంది.. గ్రామ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పై అవగాహణ కల్పిస్తారు. ప్రకృతి వ్యవసాయ విధానాలపై కూడా సదరు సిబ్బందితో కలిసి అవగాహణ కల్పిస్తారు. తక్కువ పెట్టుబడితో అధిక నికరాదాయం పొందేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ఇప్పటికే రూపొందించడం జరిగింది. గౌరవ ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొంటారు. కావున రైతు సోదరులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు కోరారు.

ప్రభుత్వ రికార్డులకు భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - సుండుపల్లి : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులను కాల్చి వేయడం తప్పుడు పనులు లెక్కలేకుండా చేశారనడానికి నిదర్శనమని అన్నమయ్య జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు యనమల భగవాన్ సహాయ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూమి విలువ కోట్లల్లో ఉన్న ప్రాంతాలైన రాయ చోటి, రాజంపేట,సుండుపల్లిలో కూడా వైఎస్సార్సీపీ నాయకులు అధికారులను మభ్య పెట్టి భూకబ్జాలకు పాల్పడ్డారని రికార్డుల టాంపరింగ్,దొంగ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డార న్నారు. వాటిని కప్పి పుచ్చుకోవడానికి ఎంతటి ఘాతుకానికైనా దిగజారుతారని ఆరోపించారు. ఉన్న తాధికారు లు అప్రమత్తమై అలాంటి ఘట నలకు చోటివ్వకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అనాథకు శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో సేద తీరుతున్న అనాథ అయిన అవ్వకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు అంత్యక్రియలు నిర్వహించారు. వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం జ్యోతి క్షేత్రం లో కన్న కొడుకే వదిలేసి వెళ్లిపోయాడు.. ఆ అవ్వ దీనస్థితిని గమనించిన రామకృష్ణారెడ్డి అక్కున చేర్చుకుని సేవాశ్రమంలో చేర్చుకున్నారు. సోమవారం ఆ అవ్వ అనారోగ్యంతో మృతి చెందటంతో సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.

ఉపాధి హామీ పథకంలో కూలీలకు బకాయిలు విడుదల చేయాలి

కలెక్టర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ వినతిపత్రం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వ్యవసాయ కార్మికు లకు జిల్లా వ్యాప్తంగా 8 వారాల డబ్బులు పెండింగ్ లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డ్వామా పి డి విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి వేణు నాయక్‌కు ఉపాధి కూలీలకు పెండింగ్ ఉన్న బకాయిలు విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించడానికి ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రంగా నిర్వహించటం లేదన్నారు. చేసిన పనులకు వారం వారం డబ్బులు చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కూలీల బకాయిలు సకాలంలో విడుదల చేయటం లేదన్నారు. వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు తిరిగి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి ధరలకు అనుగుణంగా 600 రూపాయలు కూలి ఇవ్వాలని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి కూలీలకు పనిముట్లు ఇవ్వడం లేదు వెంటనే వంద రోజులు పనులు పూర్తి చేసిన వారందరికీ పనిముట్లు ఇవ్వాలని కోరారు.

ప్రజా వేదికను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- రామాపురం : ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమాన్ని అన్ని గ్రామాలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమస్యల పరిష్కారంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ఎప్పటికిప్పుడు నిర్లక్ష్యం వహించరాదని ఆయన అన్నారు. రైతులు తమ గ్రామాల పరిధిలోని సమస్యలను ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దృష్టికి తీసుకొచ్చారు ప్రధానంగా భూములకు సంబంధించిన అర్జీలు రైతులు అధికంగా ఫిర్యాదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ విద్యుత్ శాఖ ఇన్చార్జ్ వరప్రసాద్ రెడ్డి ఎంఈఓ రామకృష్ణుడు ఆర్ఐ రవికుమార్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ తదితర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీ.బీ రోడ్ పరిధిలోని ప్రకాష్ నగర్, సాయికుటీర్ రోడ్డులలో ఎల్ఎస్‌డీసీ(లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్)లో భాగంగా ఇంటింటా సర్వేను సిబ్బంది చేశారు. ఈ సర్వేను వైద్యాధికారి డాక్టర్ ఎన్.హిమబిందు మరియు డీపీఎమ్ఓ శివశంకరయ్యలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు వాటి లక్షణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంవీ సుబ్బారెడ్డి, టీమ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆఫీసు చెట్టుకింద పాలన కొనసాగిస్తాం

మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో మా నాయకులైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి ఫోటోలు వద్దంటే చెట్టు కింద మా నాయకుల ఫోటోలు పెట్టుకొని పాలన సాగిస్తామని మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చైర్మెన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ చైర్మెన్ ఛాంబర్‌లో నా పర్మిషన్ లేకుండా కొందరు టీడీపీ నేతలు చాంబర్‌లోకి వచ్చి మా నాయకులైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి ఫోటోలు తొలగించారన్నారు. మా ఛాంబర్లో ఎందుకు ఫోటోలు తొలగించారని కమీషనర్‌ను ప్రశ్నించడం జరిగిందన్నారు. కేవలం ముఖ్యమంత్రి ఫోటో మాత్రమే ఉండాలని కమీషనర్ చెప్పారని, అందుకు మేము కూడ ఎంతో గౌరవించామని తెలుపుతూ ఫోటోలు తొలగించాలని జీవో ఏమైనా ఉందా అని అడిగితే సోమవారం జీఓ చూపిస్తానని తెలిపారన్నారు. చైర్మెన్ ఒక బీసీ మహిళా అని చిన్న చూపు చూడటం తగదన్నారు. మా నాయకులైన వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిల ఫోటోలు లేకుండా చైర్మెన్ ఛాంబర్ అవసరం లేదన్నారు. రెండు రోజులలోగా ఫోటోలు పెట్టకూడదన్న జీఓ చూపించాలని లేని పక్షంలో మా నాయకుల ఫోటోలు పెట్టుకొని చెట్టు కింద నుండి పాలన చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జిలాని, మన్నే సత్యం, అనిల్, జయంతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీ లోని ఉపోదర హైస్కూల్, కశెట్టి హైస్కూల్‌లలో సీజనల్ వ్యాధులు మరియు స్టాఫ్ డయేరియా గురించి విద్యార్థులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమీషనర్ రఘునాధ రెడ్డి హాజరై మాట్లాడు తూ ప్రస్తుతం జూన్ నుండి నవంబర్ వరకు వర్షాకాలం నీరు నిల్వ ఉండటం వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని, వాటి వలన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడు వాపు, బోధకాలు మొద లగు వ్యాధులు వస్తాయని, దోమల వ్యాప్తిని అరికట్టాలంటే దోమలు పుట్టకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.దినేష్, ప్రధానోపాధ్యాయులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నూరీ, గోవిందరెడ్డి, సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశానిక రెండో విడత ధరఖాస్తులు

విశాలాంధ్ర-లింగాల: స్థానిక పారిశ్రామిక శిక్షణా సంస్థలో చేరగోరు అభ్యర్థులకు రెండో విడత ధరఖాస్తులను ఆహ్వానించ నున్నట్లు ప్రిన్సిపల్ రఘురామిరెడ్డి ఆయన మాట్లాడుతూ ఐటిఐలో మిగుల సీట్ల భర్తీకి రెండో విడత ధరఖాస్తులను ఆహ్వానిస్తు న్నామన్నారు. ఈ నెల 24వ తేదీ సాయంత్రం లోపు ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు స్థానిక ఐటిఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. అట్లు వెరిఫికేషన్ చేయించు కున్న అభ్యర్థులకే కౌన్సెలింగ్‌నకు అవకాశమిస్తా మన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ స్థానిక ఐటిఐలో ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆయన కోరారు.

బాడీ ఫ్రీజర్ బాక్స్ వితరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రాణదాత సేవాసమితికి మరణించిన వారి పార్థివ దేహాన్ని ఉంచే బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను కానగూడూరు గ్రామ వాస్తవ్యులైన శింగనమల వెంకట సుబ్బ య్య, మిషన్ పెద్దయ్య తన భార్య వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం వితరణ చేశారు. ఈ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను ఎవరికైన ఉచితంగా పంపిస్తాము అని సంస్థ చైర్మెన్ బచ్చల సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజు, న్యాయ సలహాదారు సుమంత్‌కుమార్, డా.ఆకేపాటి శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి మరియు చెన్నకేశవలు పాల్గొన్నారు.

మధుమేహానికి మందులతో పాటు అవగాహన అవసరం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక హోమస్ పేటలోని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి వంద మందికి హెచ్‌బీఏ1సీ, ఎఫ్‌బీసీ, పీపీబీఎస్ ఉచిత మధుమేహ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, తగిన మందులను అందించారు. బయట ప్రైవేట్ ల్యాబ్‌ల నందు రూ.700తీసుకొనే ఈ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మధుమేహం పట్ల ప్రజలందరూ తగిన అవగాహన, జాగ్రత్తతో ఉండాలన్నారు. ముఖ్యంగా ఆహార పదార్థాల్లో మార్పుతో పాటు కనీసం అరగంట వ్యాయామం చేయడం దినసరి చర్యలో తప్పనిసరిగా ఉండాలన్నారు.

చర్మంపై స్పర్శ లేని మచ్చలు కుష్ఠు వ్యాధి లక్షణాలు

విశాలాంధ్ర-రామాపురం : చర్మంపై స్పర్శ లేని మచ్చలు కుష్ఠు వ్యాధి లక్షణాలు కావచ్చు వెంటనే గ్రామాల్లోకి వస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు చూపించాలని ఎం.ఎల్ హెచ్.పి తులసమ్మ అన్నారు. మండలంలోని సరస్వతి పల్లె పంచాయతీ దళితవాడలో సోమవారం జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠు వ్యాధి లక్షణాలపై సర్వే నిర్వహించారు. ఈ నెల 18 తేదీ నుండి ఆగస్టు రెండు వరకు కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లి: పరిసర ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. వేంపల్లె మండలం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లి లోని ఇమామ్ నగర్ లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలో అబెట్ తో పిచికారి చేసి, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా దోమల నివారణ కొరకు సైఫోన్‌థ్రిన్ పిచికారీ చేయడమైనది. సిద్దయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయన్నారు. లార్వా నిర్మూలన కోసం ఫ్రైడే- డ్రైడేని పాటించాలన్నారు. కార్యక్రమములో యం,పి, హెచ్ఈఓ బాబా ఫక్రుద్దీన్. సి. హెచ్.ఓ. రుక్మిణి. ఆరోగ్య కార్యకర్తలు సౌభాగ్య, స్వప్న ఆశా కార్యకర్తలు నాగేశ్వరీ, జయమ్మ పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వంలోనైనా మా రోడ్డు వేయండి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠ రావుపేట గ్రామ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు వాపోతున్నారు గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు మరమ్మతుకు కంకర తోలి వదిలేసారని ఆ రోడ్డుపై వెళ్లాలంటే నరకం కనబడుతుందని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన పని కావడంతో బిల్లులు అవుతాయా కావా అని గుత్తేదారులు పని మధ్యలో వదిలేశారని వాపోతున్నారు. అగ్రహారం మూవీ రెడ్డిగారి పల్లి గాలం గుండ్ల మాలపల్లి గాండ్లపల్లి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. గువ్వల చెరువు నుంచిస్కూల్ పిల్లలు అధిక సంఖ్యలో ఈ రోడ్డు నుంచి వస్తూ ఉంటారు .ఆటోలు రాకపోవడంతో విద్యార్థులు నడుచుకుంటూ వెళుతూ ఉంటారని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. కొత్త ప్రభుత్వం మా గ్రామస్తుల బాధను అర్థం చేసుకొని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుకుంటున్నారు. గ్రామం నుండి ఆటోలు వెళ్లాలంటే కష్టంగా ఉందని ఆటోలో సంపాదించిన డబ్బులు ఆటో రిపేర్లకు సరిపోతుందని తమ కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని త్వరితగతిన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పలువురు ఆటో డ్రైవర్లు కోరుకుంటున్నారు.

విద్యార్థులు పరస్పర సోదరభావంతో మెలగాలి

విశాలాంధ్ర-వేంపల్లి: విద్యార్థులు పరస్పర సోదర భావంతో మెలగాలని ఇన్చార్జి ప్రిన్సిపల్ చెరుకూరు శ్రీనివా సులు పేర్కొన్నారు. వేంపల్లి జిల్లా పరిషత్ బాలికల జూని యర్ కళాశాలలో సోమవారం ఫెషర్స్ డే వేడుకలు. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హై స్కూల్ ప్లస్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చెరుకూరి శ్రీనివాసులు మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ విద్యార్థినిలు జూనియర్ ఇంటర్ విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని, దీనివల్ల విద్యార్థినిలు పరస్పర సహకారంతో, సఖ్యతతో , ముందుకెళ్లడానికి అవకాశం ఉంటుందని, సోదర భావం పెంపొందుతుందని వారన్నారు.. ముఖ్యంగా విద్యార్థినిలు తమకు అర్థం కాని విషయాలను అధ్యాపకులను అడిగి మరీ తెలుసుకోవాలని వారు గుర్తు చేశారు.. విద్యార్థినిలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే తమ సబ్జెక్టులో తమకు ఎదురయ్యే సందేహాలను, అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వారన్నారు.. సీనియర్ విద్యార్థినుల, అధ్యాపకుల సలహాలు సూచనలు తీసుకొని అన్ని సబ్జెక్టులపై మంచి పట్టు సాధించాలని వారు తెలిపారు... ఈ కార్యక్రమంలో పిజిటి అధ్యాపకులు ఏ.వెంకట్, రమేష్, గుర్నాథ్ రెడ్డి, సురేష్, కృష్ణవేణి, రాధా, సాయి గారు, పద్మావతి పాల్గొన్నారు.

భవిత సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జి మండల విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-కడప : సిద్ధవటం మండల కేంద్రమైన పెద్దవటం బ్రాహ్మణ వీధిలో ఉన్న దివ్యాంగుల విద్యార్థుల భవిత సెంటర్ ను సోమవారం ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులు హాజరు పట్టిక ఉపాధ్యాయుల వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు మాట్లాడుతూ సెంటర్లోని విద్యార్థుల హాజరు శాంతాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మానసిక దివ్యాంగుల విద్యార్థులకు ప్రతి బుధవారం జరిగే ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులకు తెలియజేయాలని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్యా ఉపాధ్యాయులు పద్మావతి విజయలక్ష్మి జోష్ణ దేవి తదితరులు పాల్గొన్నారు.

రూ.30 వేలు పలికిన మంగపట్నం మొహరం లడ్డు

విశాలాంధ్ర ముద్దనూరు : మండలం లోని మంగపట్నం గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా లడ్డు వేలం పాటలో భాగంగా 30 వేల రూపాయలకు దక్కించుకున్నట్లు మొహరం కమిటీ సభ్యులు తెలిపారు,కోడికాండ్లపల్లె గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ రెడ్డి,నవీన్ రెడ్డి వేలం పాటలో లడ్డును దక్కిచు కున్నారు. మంగపట్నం గ్రామం లో మొహరం పండుగ ప్రతి సంవత్సరం ఎంతో వేడుకగా జరుగుతుంది,ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిం చారు. పీర్లను గ్రామం అంత ఊరేగించి కులమతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంతారా వేశాలు, కోలాటం, ఆర్కెస్ట్రా ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు వందల సంఖ్యలో రావడంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

చేపల చెరువులో వేలం పాటలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని మఠం చెరువు బహిరంగ వేలం పాటలో నిర్ణయించడం జరుగుతుందని మత్స్యకార శాఖ అధికారి కిరణ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె సచివాలయం పరిధిలో ఉన్న మఠం చెరువును బహిరంగ వేలం పాట వేయడం జరుగుతుందని వేలంపాటలు పాల్గొన్నవారు 500 రూపాయలు డిపాజిటు చెల్లించి వేలంపాట ద్వారా లీజుకు ఇవ్వడం జరుగుతుందని వేలం అటుకులు ఆధార్ కార్డు సమర్పించాలని 25వ తేదీన జరగబోయే బహిరంగ వేలం పాటలో మండల అభివృద్ధి మత్స్య క్షేత్ర కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 12 వరకు జిల్లా కలెక్టర్ జిల్లా మత్స్యకార శాఖ అధికారుల ఆదేశాలతో వేలం పాటలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బ్రహ్మంగారిమఠం మండల స్థాయి అధికారులు అనుమతితోనే వేలంపాటలు నిర్ణయిస్తామన్నారు. తమ నిబంధనలను పాటించాలని ఆయన, తెలిపారు.

రేపటి నుండి 5 రోజుల పాటు ఆధార్ క్యాంపు

విశాలాంధ్ర - ముద్దనూరు : మండలం లోని ముద్దనూరు టౌన్, నల్లబల్లె, తిమ్మాపురం, ఉప్పలూరు గ్రామాల సచివాయలల్లో ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు, ఆయన మాట్లాడుతూ రేపటి నుండి 5 రోజుల పాటు ఈ క్యాంపు ఉంటుంది, కావున మండలంలోని ప్రజలు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

దళిత మహిళలకు అన్యాయం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి: డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర-రాయచోటి : దళిత మహిళలకు అన్యా యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ నేతృత్వంలో కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాధితులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు లుగా ఎర్రగుంట్ల గురుకుల పాఠశాలలో సీనియర్ ఫ్యాకల్టీ గా పనిచేస్తున్న సునీత అనే దళితురాలిని లంచం డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేశారని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకు కక్ష సాధింపుగా ఆమెకు ఉద్దేశ పూర్వకంగా పోస్టింగ్ ఇవ్వకుండా ఆమె స్థానంలో జూనియర్ ఫ్యాకల్టీని నియమించారని తెలిపారు. ఈ విధంగా నియమించడం చట్ట విరుద్ధమని ఆదేశాలున్నప్పటికీ ఏ విధమైన చర్యలు లేవని అన్నారు. తక్షణం సునీతకు ఎర్రగుంట్ల గురుకుల పాఠశాలలో విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రామాపురం మండలానికి చెందిన సుధామణి, చినరాములమ్మ అనే దళిత మహిళలకు భూ పంపిణీ గాను అసైన్మెంట్ కమిటీలో ఆమోదం పొందినప్పటికీ అప్పటి వైసిపి పార్టీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి దళిత మహిళల పేర్లు ఆన్‌లైన్ కాకుండా పట్టా ఇవ్వకుండా అడ్డుకున్నారని అన్నారు. ఇందుకు అప్పటి రామాపురం మండల ఇన్‌చార్జి తహసీల్దార్, ప్రస్తుతం ఇప్పుడు డిటీగా ఉన్న అరవింద్ కిషోర్ దళిత మహిళలకు పట్టాలు ఇవ్వకపోవడమే కాకుండా భూమి పరిశీలన పేరుతో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అనుచరులతో దళిత మహిళలపైన దాడి చేయించారని అన్నారు. తక్షణమే విచారణ జరిపి డిటి అరవింద్ కిషోర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకొని దళిత మహిళలకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు శ్రీనివాసులు, పెద్ద గంగయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం సాగుతుంది

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం సాగుతుందని కమలాపురం వైయస్సార్‌సిపి మాజీ ఎమ్మెల్యే పి రవి రెడ్డి ఆరోపించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులతో ఎమ్మెల్యే కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పరిపాలన నడుస్తుంది. అసెంబ్లీ వద్ద జరిగిన పోలీసులు తీరు అత్యంత దారుణం. అని అన్నారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో దారు ణ మైన హత్యలు జరిగాయి. తెలిపారు అంతేకాక వందల సంఖ్యలో హత్యాయత్నాలు జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం. అని అన్నారు. ఈ హత్యలను, హత్యాయత్నాలను ప్రేరేపిస్తున్నది ఆ ప్రభుత్వమే. బాధిత వహించలన్నారు. ఇంత అరాచకం జరుగుతున్న సీఎం గాని హోంమంత్రి గాఇఇ ఒక రివ్యూ పెట్టిన పాపాన పోలేదు. ఆవేదన వ్యక్తపరిచారు. వినుకొండలో రషీద్ ను చంపడం అత్యంత దారు ణం.ఈ విషయమని రాష్ట్ర ప్రజలే కాకుండా ప్రపం చంలోని ప్రజలందరూ ఈ విషయం అందరికీ తెలిసిం దన్నారు. వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి. మాజీ ఎంపి రెడ్డప్ప లపై దాడులు చేసి మా పైనే కేసులు పెట్టడం ఎంత దారుణం విషయమని ఈ విషయాలన్నిటిని ప్రజలు గమనిస్తూనే వున్నారు. వీటిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇలాంటి సంస్కృతికి నాంది పలుకుతున్నారు... వీటికి పర్యవసానం చెల్లించక తప్పదు. ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర వైస్ చైర్మన్ మారకోళ్ల శ్రీనివాస్ రెడ్డి మహమ్మద్ సాదిక్ గంగాధర్ రెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి మాజీ జెడ్పిటిసి మస్తానయ్య వర్క్ బోర్డు సభ్యుడు షావలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయరాదు : డిఆర్ఓ

విశాలాంధ్ర-రాయచోటి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన వినతులను వేగవంతంగా పరిష్కరించాలని డిఆర్ఓ సత్యనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశిత గడువులోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలను పదే పదే కార్యాల యాల చుట్టూ తిప్పుకోకుండా పరిష్కరించలేని సమస్యలను లబ్దిదారునికి వివరిస్తూ వారికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తుంటాయని భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిఆర్డిఎ పిడి సత్యనారాయణ, డిపిఓ ధనలక్ష్మి, డ్వామా పిడి మద్దిలేటి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు: వీరబల్లి మండలం, కే వడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు తమ గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య ఉందని, తాగడానికి నీరు లేక కుంటలలో ఉన్న నీరు తాగి మా గ్రామస్తులు డెంగ్యు, మలేరియా, వంటి వ్యాధులకు గురయ్యారని, గ్రామంలో సుమారు 200 పైచిలుకు ఇల్లు ఉన్నాయన్నారు. వెంటనే మా గ్రామానికి మంచినీటి వసతి కల్పించి సమస్య పరిష్కరించాలని, అలాగే చిన్నమండెం మండలం మల్లూరు కొత్తపల్లెకు చెందిన కే.చంద్రయ్య నా కుమారులు కే. రిత్విక్, కే.విశ్వగిరి వీరు మదనపల్లె రోడ్డులో ఉండే శ్రీ చైతన్య స్కూల్లో 9వ తరగతి చదువుతున్నారు. నాకు ప్రస్తుతం ఆరోగ్యం బాలేదు. ప్రైవేట్ స్కూల్లో ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాను. వీరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు టిసి ఇప్పించాలని అర్జీ సమర్పించారు. వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ సత్యనారాయణ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

దివ్యాంగుల ప్రత్యేక పరికరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతుల దివ్యాంగులుపరికరాలు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణకిషోర్ కోరారు. సోమవారం విభిన్న ప్రతిభావంతుల దివ్యాంగుల పరికరాలను కృష్ణ కిషోర్ పంపిణీ చేశారు. కృత్రిమ కాళ్లు, చేతులు మొదలగు పరికరములు (వికలాంగులకు) దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఇవే కాకుండా ఇంకా ఎవరికైనా ఆర్టిఫిషియల్ లిమ్స్ కానీ మూగ, చెవిటి పరికరాలు కావాలన్నా ఏడి కార్యాలయం నందు తెలియపరచాలని, తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతులు అందురు పరికరాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విభిన్న ప్రతిభావంతులు మీరు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనిల్ కపూర్, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు గాదె శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

డిఏఓ ఆదేశాలు పాటించక పోతే చర్యలు తప్పవు

విశాలాంధ్ర –బద్వేలు : గోపవరం అట్లూరు మండల వ్యవసాయ అధికారి రామక్రిష్ణ వ్యవసాయ విస్తరణ అధికారులకు, గ్రామ వ్యవసాయ అధికారులకు అట్లూర్ మండల రైతు భరోసా కేంద్రం లొ సోమవారం మీటింగ్ నిర్వహించడం జరిగింది, మీటింగ్ లొ అయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు అందుబాటులో కచ్చితంగా ఉండాలి, అలాగే వర్షాలు పడుతుండటం తో రైతులు ఇబ్బంది కి గురి కాకుండా సలహాలు సూచనలు ఇవ్వండి మీకు తెలియని యెడల నాకు తెలియజేయండి ఎందుకంటే మనం ఉండడమే రైతుల కోసం కాబట్టి గుర్తు పెట్టుకొని అందరు భాద్యత గా వ్యవహరించాలి, పిఎం కిసాన్ ఫిసికల్ వెరిఫికేషన్, సాయిల్ సాంపిల్స్ రేపటిలోపల కంప్లీట్ చేయక ఫోతే మీరే ఇబ్బంది పడతారు అని అయన హెచ్చరించారు. కాబట్టి అందరు రేపటినుండి పొలం పిలుస్తోంది ప్రోగ్రాం ఉంది అందరు రైతులకు తెలియజేయండి రైతులు అందరు పాల్గొనేలా ఏర్పాటు చేసుకోండి అని చెప్పారు ఈ కార్యక్రమం లొ వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్, ఓబయ్య, గ్రామ వ్యవసాయ అధికారులు అరుణ, సునీత, సందీప్, రామామోహన్ రెడ్డి, అనూష, సందీప్, సుబ్బయ్య, బాదుల్ల పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

35 మందిపై కేసులు- రూ.4లక్షల అపరాధ రుసుం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలం అర్బన్, రూరల్ ప్రాంతాలలో సోమవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 35 మందిపై కేసులు నమోదు చేశారు. వీరికి రూ.4లక్షల అపరాధ రుసుం విధించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎస్ఈ శ్రీనివాసబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మధుసూదన్ రావు, మధులత, ఆపరేషన్ ఎర్రగుంట్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు నాగరాజు, వీరాంజ నేయరెడ్డి, రవికుమార్, మస్తాన్ పాల్గొన్నారు.

వైవీయూ వైస్ ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ పి. పద్మ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన యూనివర్సిటీ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గాఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ఆచార్యులు ప్రొఫెసర్. పి.పద్మ నియమితులయ్యారు. నియామకపు పత్రాన్ని వైవియు వీసి ప్రొ కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డిలు ఆమెకు అందజేశారు. ఈ స్థానంలో పనిచేస్తున్న ప్రొ షావలి ఖాన్ కర్నూల్ ఉర్దూ యూనివర్సిటీ కి వీసీగా నియమితులు కావడంతో ఆ స్థానంలో ఆచార్య పద్మ ను నియమించారు. ఆచార్య పద్మ వైవీయూ హాస్టల్స్ అడిషనల్ చీఫ్ వార్డెన్ ,ఎక్స్‌టర్నల్ ఎగ్జామినేషన్స్ చీఫ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలను నిర్వర్తిస్తారని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుమానిటీస్ డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఉన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఉద్యమిస్తాం :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థుల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు చేపడతామని ఏఐఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు 20 నుండి 30 వరకు వసతి గృహాల లోని విద్యార్థుల సమస్యల గుర్తించి పరిష్కారం కోసం సర్వే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సోమవారం మండలం లోని బిసి వసతి గృహాలను పరిశీలించా మన్నారు.ఈ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ ఛార్జీలను తక్షణమే విడుదల చేసి 2500 కి పెంచాలన్నా రు. ప్రతివారం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆశ్రద్ధ చేసే వార్డెన్ లను విధుల నుంచి తొలగించాలన్నారు.వార్డెన్,కమాటి ఖాలీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.వసతి గృహాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, పర్మినెంట్ భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రసాద్, సభ్యులు వంశీ,రవి తదితరులు వసతి గృహాల సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

..విచారణ జరిపిస్తాం

(మొదటి పేజీ తరువాయి) కార్యాలయంలోనే ఉన్నట్లు తెలిసింది. ఆ తర్వాత ఘోర అగ్ని ప్రమాదం జరగడం ఆశ్చర్యంగా ఉంది. గత ప్రభుత్వంలో గౌతమ్ తేజ్ పైన అనేక ఆరోపణలు ఉన్నాయి కాబట్టే ఉద్దేశ్య పూర్వకంగా అగ్నిప్రమాదం జరిగిందనే అనుమానాలు వస్తున్నాయి. గత ఐదేళ్ల కిందట నిర్మించిన కొత్త భవనంలో మంటలు ఎలా వ్యాపించాయి. ఈ ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. సీఎం ఆదేశాల మేరకు నేడు డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఐడి చీఫ్ ప్రత్యేక హెలికాప్టర్‌లో మదనపల్లెకి వచ్చి వివరాలు సేకరించడం జరుగుతుంది. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన..

ముగ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్

- అన్ని రెవెన్యూ కార్యాలయాల వద్ద నైట్ వాచ్ మెన్ తప్పనిసరి
- నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తే కఠిన చర్యలు తప్పవు
:జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప : చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సస్పెండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బద్వేల్ డివిజన్ బి. కోడూరు మండలం మున్నెల్లి రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ లో 4.27 ఎకరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు (1985) చెందిన స్థలాన్ని.. జి.విద్యాసాగర్ , డిప్యూటీ తహశీల్దార్ (ఎఫ్ ఏ సి)(28.10.2023), గ్రామ సర్వేయర్ ఏ.ప్రవీణ్ కుమార్, వీఆర్వో జే. గురవయ్య...ఈ ముగ్గురు కలిసి రికార్డులను వెరిఫై చేయకుండా, ప్రాథమిక విచారణ చేయకుండా దురుద్దేశ్యంతో, నిబంధనలకు వ్యతిరేకంగా కొండా వెంకటసుబ్బమ్మకు మ్యుటేషన్ చేశారు. దీంతో కొండా వెంకటసుబ్బమ్మ 14.2.2024 లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (ప్యాక్స్) లో మార్టిగేజ్ చేసి రూ.8 లక్షల రుణం కూడా తీసు కుంది. ఈ మొత్తం వ్యవహారంపై బద్వేల్ ఇంచార్జి ఆర్డీవో చంద్రమోహన్ ను విచారణ అధికారిగా నియమించి నివేదికను తెప్పించుకున్న జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పై ముగ్గురు రెవెన్యూ అధికారులను తక్షణమే సస్పెండ్ చేశారు. అంతే కాక వీరిపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా చార్జెస్ ను కూడా ఫ్రేమ్ చేశారు. ఇక మీదట ఏ అధికారి అయినా చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన, నిబంధనలకు వ్యతిరేకంగా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అన్ని రెవెన్యూ కార్యాలయాలకు నైట్ వాచ్ మెన్ తప్పనిసరి : ఆర్డీవో, తహశీల్దార్..అన్ని రెవెన్యూకార్యాల యాలకు నైట్ వాచ్ మెన్ ..లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు.

ఆశాలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

ఆశాలకు ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలి
ఉద్యోగ భద్రత కల్పించాలి- రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిణి డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో ఆశా కార్యకర్తలు ఉద్యోగాలు మానుకోవాలని లేకుంటే తొలగిస్తామనిరాజకీయ నాయకులు ఆశాలను బెదిరించడం, వేధించడం మానుకోవాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.సుభాషిణి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా సమితి పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పి.సుభాషిణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు గుంటి. వేణుగోపాల్, ఎల్. నాగ సుబ్బారెడ్డి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు మరియమ్మ,కే కల్పన, వర్కింగ్ ప్రెసిడెంట్ బి శాంతమ్మ పాల్గొని ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా జిల్లాలో గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేటువంటి సర్వేలను, వైద్య సదుపాయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అతి తక్కువ వేతనంతో సెలవులు లేకుండా పనిచేస్తూ ఉన్న ఆశా కార్యకర్తలను మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మీరు మానుకోవాలని టిడిపి నియోజకవర్గ, మండలాల, గ్రామీణ నాయకత్వం తప్పుడు కంప్లైంట్ ఇచ్చి అధికారులతో నోటీసులు జారీ చేపించడాన్ని తప్పుపట్టారు. తక్షణం అధికారులు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కోవిడ్-19 లో ఆశా కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పనిచేశారని కోవిడ్ ను అరికట్టడంలో ఘననీయంగా పనిచేసిన ఆశా కార్యకర్తలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 'గ్లోబల్ హెల్త్ లీడర్'అనే బిరుదు ఇచ్చిందని అన్నారు. మా పార్టీ అధికారంలోకి వచ్చింది మీరు ఉద్యోగాలు మానుకోండి మా వారిని నియమించుకోవాలని అంటున్న తెలుగుదేశం నాయకులారా కరోనా వచ్చినప్పుడు మీ ఇండ్లలో ఉన్నటువంటి మీ బంధువులను మీరు తాకి వైద్యం అందించక ప్రాణభయముతో మీరు ప్రక్కన ఉన్నప్పుడు మీ బంధువులకు కరోనా వైద్యం అందించడంలో కీలక పాత్ర ఆశా కార్యకర్త పోషించింది అని తెలిపారు. అది గుర్తు లేదా! అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇస్తానని ఉద్యోగానికి భద్రత కల్పిస్తానని అనేక హామీలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ హామీలలో కనీస వేతనం 26, వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సాధారణ సెలవులు, వేతనముతో కూడినమెటర్నటీ సెలవులు, మెడికల్ సెలవులు ఇవ్వాలని ఆశా మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మట్టి ఖర్చులకు 20వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు, పెన్షన్ వేతనంలో సగం ఇవ్వాలని, ఏఎన్ఎం గా ఉత్తీర్ణత పొందిన ఆశాలను ఏఎన్ఎం గా పదవులను కల్పించాలని ,ఆశాల రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాల పెంచాలని అంతవరకూ ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేయకూడదని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకులు చేస్తున్న వేధింపులు ఆపకపోతే రాజకీయ నాయకులు ఇచ్చిన తప్పుడు కంప్లైంట్ ల పైన అధికారులు నోటీసులు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కేసి బాదుల్లా, జిల్లా కార్యదర్శి లింగన్న, జిల్లా నాయకులు పి చంద్రశేఖర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కానగల మున్నయ్య, జిల్లా కోశాధికారి అమ్ములు, ఉపాధ్యక్షులు శోభారాణి, పెద్ద అనసూయ, కరుణామణి, పద్మావతి, దేవి, కళావతి, పోలమ్మ, పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-రాజంపేట: లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు నరసింహరాజు సహకారంతో సోమవారం శంకరాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. చిన్న వయసులోనే క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవరచుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోగలరని తెలిపారు. అనంతరం కేకు పోసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరసింహరాజు, కార్యదర్శి పిడికిటి సంతోష్, షేక్ అబ్దుల్లా, పెనిగలపాటి చంద్ర నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటిలో సీటు సాధించిన రైల్వేకోడూరు విద్యార్థి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండల కేంద్రంలోని రామ్ నగర్ లో నివాసం ఉంటున్న కాలువ రవీంద్ర సతీమణి కాలువ గిరిజ కుమారుడు కాలువ స్నేహిత్ సాయి విద్యార్థి తన ప్రతిభను కనబరిచి కర్నాటక రాష్ట్రంలోని దార్వాడ లో ఐఐటీ సీటు సాధించాడు. కోడూరు నారాయణ హైస్కూల్ లో 10వ తరగతి, విజయవాడ నారాయణ కాలేజీ లో చదువు పూర్తి చేసి దేశ వ్యాప్తంగా జరిగిన ఐఐటి పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాడు. సాయి ఐఐటి లో సీటు సాధించడం పట్ల పలువురు నుండి ప్రశంసలు అందుకున్నారు.

..తక్షణమే స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి) డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్...లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

..న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమంలో బాధితులతో వారు స్వయంగా ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదంపై సమగ్రవిచారణ - బాస్

విశాలాంధ్ర- పీలేరు : మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదాంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలికిరి లో సోమవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కీలకమైన తపాలా విభాగంలో రికార్డులు కాలి బూడిద అయ్యాయన్నారు. గౌతమ్ తేజ్ అనే ప్రభుత్వ అధికారి నిన్న రాత్రి 11 గంటల వరకు కార్యాలయం లోపల ఉన్నారని తెలిపారు. ఆయన కార్యాలయం నుంచి వెళ్లిన తర్వాత సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం సంభవించడం చూస్తుంటే ఈ సంఘటనలో గౌతమ్ తేజ్ ప్రమేయం ఉందని అనుమానాలు రేకెత్తిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో గౌతమ్ తేజ్ అనే అధికారిపై అనేక ఆరోపణలు వచ్చేవని కాబట్టే ఉద్దేశ్య పూర్వకంగా అగ్నిప్రమాదం జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మదనపల్లి పరిసర ప్రాంతాలలో భారీ స్థాయిలో భూధందా జరిగిందని దీనిపై సమగ్ర విచారణ జరుపుతారని, నూతన సబ్ కలెక్టర్ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఈ అగ్నిప్రమాదం జరిగి పలు కీలక ఫైళ్ళు, పలు భూములకు సంబంధించిన రికార్డులు కాలి బూడిద కావడం చూస్తుంటే దీనిలో భారీ కుట్ర దాగి ఉందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఉన్నతాధికారులు ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను, సిసి కెమెరా ఫుటేజ్‌లను బహిర్గతం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్లంగి కృష్ణయ్య, వంగిమల్ల గురునాథ, కటారి గంగాధర్, హరినాధ, బంగి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

యంయస్ఎఫ్ మాల విద్యార్థి సంఘం

రాయలసీమ జిల్లాల అధ్యక్షులుగా మలతోటి నరేష్

విశాలాంధ్ర- పీలేరు : సార్వత్రిక ఎన్నికల అనంతరం మాల మహానాడు రాయలసీమ జిల్లాల కార్యవర్గ సమావేశం తిరుపతి పట్టణం యూత్ హాస్టల్‌లో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కలికిరి మండలం అద్దవారిపల్లెకి మలతోటి నరేష్‌ను మాల విద్యార్థి సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు తాను ఒక సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. మాల జాతి అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా శ్రమిస్తానని తెలిపారు.మాల విద్యార్థులకు అదేవిధంగా పేద విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తాను అంతేకాకుండా మాలా విద్యార్థులలో విద్య మరియు సాధికారతను పెంపొందించే విధంగా పని చేస్తాను.మాలా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను పరిష్కరించడానికి పోరాటం చేస్తాను ,మాలా విద్యార్థులు తమ ఆందోళనలు, ఆకాంక్షలను వినిపించేందుకు ఒక వేదికను ఏర్పాటు చేసే విధంగా పనిచేస్తాను ,మాల కమ్యూనిటీ యొక్క సమగ్ర అభివృద్ధి మరియు అభ్యున్నతికి కృషి చేస్తాను అని తెలిపారు.తన పై నమ్మకం ఉంచి తను పదవి కేటాయించిన మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పీలేరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర- పీలేరు :సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనంతపురం జిల్లా నుండి పీలేరు తహసీల్దార్‌గా నియమితులైన మహబూబ్ బాషా తిరిగి సొంత జిల్లాకు బదిలీ కావడంతో సోమవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఆయన సేవ లను పురస్కరించుకుని పీలేరు ప్రెస్ క్లబ్ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పీలేరు ప్రెస్ క్లబ్ నాయకులు తహసీల్దార్ మహబూబ్ బాషా కు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ మల్లెల మాట్లాడుతూ తహసీల్దార్‌గా మహబూబ్ బాషా సమర్థవంతంగా, నిజాయి తీగా పని చేశారని కొనియాడారు. ప్రభుత్వ భూములను భూకబ్జాదారుల నుంచి కాపాడేందుకు మహబూబ్ బాషా తీసుకున్న చర్యలను జాకీర్ కొనియాడారు. పీలేరు ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడంలో ఆయన అంకితభావంతో పనిచేశారని అన్నారు.తహసిల్దార్ మహబూబ్ బాషా మీడియా ప్రతినిధుల పట్ల చూపిన స్నేహపూర్వక ప్రవర్తన మరియు ఆయన ఇచ్చిన సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు,ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జాకీర్ పఠాన్, జమీల గౌస్,ఖాదర్ భాషా, జానం గంగిరెడ్డి, షేక్ మస్తాన్ సాహెబ్, నంద్యాల నాగరాజు, రవికిషోర్, తులసీకృష్ణ, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-రామసముద్రం :వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం రామసముద్రం మండలంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని ఎలవ నెల్లూరు పంచాయితీ కొత్తూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు (50) పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రామ సముద్రం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు 108 వాహనంలో పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడ వైద్యులు తెలిపారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నప్రమాదంపై సమగ్రవిచారణ

విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కాదు.. ఉద్దేశపూర్వకంగానే తగలబెట్టారు

రాత్రి 10:30 వరకు గౌతమ్ తేజ అనే ఉద్యోగికి ఆఫీస్‌లో పనేంటి.?

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో జరిగిన విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ పైన పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ సిపిఐ నాయకులు అర్డిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ నిజంగా షాక్ సర్క్యూట్ జరిగి ఉంటే కారణంగా విలువైన ప్రభుత్వ రికార్డులు, రెవెన్యూ కోర్టులో ఉన్నటువంటి రికార్డ్స్, పూర్తిగా కాలి బూడిదయ్యాయి,దీనిపైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మాకు పలు అనుమానాలు ఉన్నాయి.నిజంగా షాక్ సర్క్యూటే జరిగింటే ఆర్డిఓ ఛాంబర్ ఎక్కడగాని డామేజ్ జరగలేదు,సీసీ చాంబర్ కూడా డామేజ్ జరగలేదు. కేవలం డామేజ్ జరిగింది. కేవలం ఏఓ చాంబరు, సెక్షన్లులలో,రికార్డు రూములు మాత్రమే కాలిపోవడం పైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మదనపల్లి ప్రాంతంలో గతంలో అనేక చోట్ల ప్రభుత్వ విలువైన భూములు కబ్జాలు జరిగాయి, ఇలాంటి భూములు రెవెన్యూ కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో కోర్టులో చర్చికి వచ్చే సమయంలో కొత్త సబ్ కలెక్టర్ రావడంతో రాత్రికి రాత్రే రికార్డులను తగలబెట్టారు అనే అనుమానం వ్యక్తం అవుతోంది అన్నారు.రాత్రి పదిన్నర ప్రాంతం వరకు గౌతం తేజ అనే ప్రభుత్వ అధికారి ఇదే కార్యాలయంలో 10:30 గంటల వరకు ఉండడం,11:30 సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగిందనడంతో రెవెన్యూ అధికారుల పైనే అనుమానాలు వస్తున్నాయన్నారు. ఎంఅర్ఓ కార్యాలయాలలో ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయని, పుంగనూరు,మదనపల్లి, తంబళ్ల పల్లె నియోజకవర్గాలలో ఎంఅర్ఓ కార్యాలయాలకు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈరోజు ఇలాంటి సంఘటనలు మదనపల్లిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఐఎఎస్,ఐపీఎస్ అధికారుల అవినీతి వల్లనే ఇలాంటి దుర్మార్గాలు జరుగుతున్నాయని, అధికారులను మార్చక పోతే మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు కాల్చి బూడిద చేస్తారని ఆరోపణ చేశారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నప్రమాద సంఘటన పైన సమగ్రమైన విచారణ జరిపి,షాక్ సర్క్యూట్ జరిగిందా,లేక ఉద్దేశపూర్వకంగా తగలబెట్టార అనేది నిజానిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబశివ నియోజక వర్గ కార్యదర్శి కె మురళి,మాధవ్,తిరుమల,చంద్ర,మురళి తదితరులు పాల్గొన్నారు.

భూ బకాసురుల చిట్టా....చంద్రబాబు దృష్టికి..!

- ఆక్రమణదారుల్లో గుబులు..- రెవెన్యూ అధికారుల్లో వణుకు..!

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి నియోజకవర్గంలో భూ అక్రమాలు భూకబ్జాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి పోవడంతో ఆక్రమణదారుల్లో గుబులు, రెవెన్యూ అధికారుల్లో వణుకు మొదలైంది. వైసిపి ప్రభుత్వం హయాంలో వైసీపీ నాయకులు భూస్వాములు ధనవంతులకు డీకేటి పట్టాలు ఇవ్వడం పలుచోట్ల అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములను నాయకులు ఆక్రమించుకోవడం జరిగిందని, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూ అక్రమాలపై ఘాటుగా స్పందించారు. భూ అక్రమాలపై సమగ్రమైన దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. దీంతో జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రభుత్వ భూముల అక్రమాలపై విచారణ చేసి అనర్హులు డీకేటి పట్టాలు పొందారు. కొందరు బినామీ పేర్లతో పట్టాలు తీసుకున్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్న వాటి వివరాలను, అలాంటి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట రెవెన్యూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ భూ అక్రమాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఆక్రమించుకున్న భూములను స్వాధీనపర్చుకోవడానికి రెవిన్యూ యంత్రాంగానికి పెను సవాల్‌గా మారింది. కొన్నిచోట్ల రెవెన్యూ అధికారులు వైసీపీ నాయకుల ఒత్తిడికి మామూళ్లకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులకు భూస్వాములకు ధనవంతులకు టీకేటీ పట్టాలు అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి భూములు లేని నిరుపేదలకు డీకేటి పట్టాలు మంజూరు చేయాల్సిన అధికారులు నిబంధనలు పాటించకుండా పట్టాలు మంజూరు చేసినట్లు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అన్నమయ్య జిల్లాలో 103.15 ఎకరాల ప్రభుత్వ భూమిని 84 మందికి అక్రమంగా ఇచ్చినట్లు ముఖ్య మంత్రి విడుదల చేసిన శ్వేత పత్రంలో పేర్కొన్నారు. సంబేపల్లి, రాయచోటి, రామాపురం మండలాల్లో ప్రభుత్వ భూములు భారీగా భూ అక్రమాలు భూకబ్జాలు జరిగాయని తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నాయకులు మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకొస్తున్నారు. ఇలా భూ అక్రమాలు జరిగితే భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలకు భూమి ఇవ్వడానికి భూములు ఉండవని ఆదర్శ రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇవి కాకుండా చాలాచోట్ల డీకేటి పట్టా భూములు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. ఈ భూములను రాజకీయ పలుకుబడిన ఉపయోగించి రెవెన్యూ కార్యాలయంలో తమ పలుకుబడిని ఉపయోగించి కొనుగోలు చేసిన వారి పేరు మీద రికార్డులు తయారు చేయించుకొని పట్టా పాసు పుస్తకాలు పొందిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం డీకేటి భూములు కొనడం అమ్మడం నేరం అయినా కొనుగోలు చేయడం రెవెన్యూ అధికారులకు మామూళ్లు లేదా నయానా భయానా పట్టాలు మార్చుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలా మార్పు చేసిన భూములపై తెలుగుదేశం ప్రభుత్వం విచారణ చేపడితే ఇలాంటి భూములను స్వాధీనం చేసుకొని నిరుపేదలైన భూమిలేని వారికి పట్టాలిచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటును అందించినట్లు అవుతుంది. అయితే ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలు అక్రమాలు జరిగాయి. ఇప్పటివరకు స్వాధీన పరుచుకున్న భూములు ఎన్ని ఎకరాలు రెవెన్యూ అధికారులు తేల్చలేదు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆక్రమించుకున్న భూములను స్వాధీన పరుచుకుంటారా లేక తూతూ మంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకుంటారా వేసి చూడాల్సి ఉంది.

సర్పంచులపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలి

విశాలాంధ్ర-గాలివీడు: గత వైసిపి ప్రభుత్వం సర్పంచులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తి వేయాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పూలుకుంట సర్పంచ్ పార్థసాదిరెడ్డి కోరారు. ఆయన సోమవారం నూలువీడులో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మంజూరైన నిధులను దొంగ దారిన ఇతర పనులకు మళ్లించుకున్నదని తద్వారా పంచాయతీలు అభివృద్ధికి నోచుకోలేక నిర్వీర్యమై పోయాయని తెలిపారు. నిధులు మళ్లింపు పై తాము ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చంబార్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు ఏపీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మి ముత్యాలు రావు ఆధ్వర్యంలో గత వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టామని తెలిపారు. సర్పంచుల హక్కుల కోసం నిధులు కోసం చేపట్టిన నిరసనలకు అన్యాయంగా తమపై అప్పటి వైసీపీ ప్రభుత్వం కేసులను నమోదు చేసిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం తమపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోపురి రమణయ్య రామానుజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లె పంచాయతీలో ఆక్రమించిన భూమిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 200నందు అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ భూమి పై చర్యలు తీసుకోవాలని సోమవారం తహసీల్దార్‌కు భారతీయ జవాన్ కిసాన్ పార్టీ రాయలసీమ కన్వీనర్ తీట్ల రవికుమార్, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డిలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు చేశారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు బ్రహ్మ పదం అంటూ సర్వే నెంబర్ 200 లో దాదాపు 15సెంట్ల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి, బేస్ మట్టము నిర్మించి చుట్టూ కంచ వేసుకొని ఉన్నారని, గత రెండు సంవత్సరాలుగా ఈ తంతు జరుగుతున్న స్థానిక పంచాయతీ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ చర్య తీసుకోలేదని అన్నారు. ఈ ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించిన స్థలంలో గుడిని నిర్మిస్తామని చెబుతున్నారని ఇక్కడ గుడి నిర్మించి వారి వారి వ్యాపారాలు అయిన యంత్రాలను అమ్ముకోవడం, జాతకాలు చెప్పడం ద్వారా డబ్బులు సంపాదన మాత్రమే ధ్యేయంగా కనబడుతుందని, బ్రహ్మంగారి కాలజ్ఞాణ తత్వాన్ని ఆయన చూపిన మార్గాన్ని ఆచరించడానికి కాదని, సొంతంగా జాతకాలు చెప్పడానికి లేదా ఇతర కార్యక్రమాలకైన సొంతంగా స్థలం కొనుక్కోవాలని, బ్రహ్మంగారు తనను తాను ఏనాడు దేవుడిగా చెప్పుకోలేదని, ఇక ఆయన పేరు చెప్పుకొని ఇలా చేయడం భావ్యం కాదని ఫిర్యాదులు చేశారు.

సీజనల్ వ్యాధులపై హై అలెర్ట్..

పారిశుధ్యం,జల శుద్ధి పై నిరంతరం పర్యవేక్షణ
దోమల నివారణకు చర్యలకు ప్రాధాన్యం
గ్రామీణ ప్రాంతాల్లో నీటి పరీక్షలు
గుంత కొలాయిలు లేకుండా చర్యలు
వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన
ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా పంచాయతీ అధికారి

విశాలాంధ్ర-కడప : వర్షాకాలం రావడంతోనే సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయి.ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా మలేరియా డయేరియా టైఫాయిడ్ ,డెంగీ లాంటి వ్యాధులు ప్రబలి భయాందోళనకు గురిచేస్తాయి.దీంతో అధికారులు ముందుగానే వాటిపై అలర్ట్ అయ్యారు. గ్రామీణ పారిశుధ్యం, నీటి శుద్ధి,దోమల నివారణ ,వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి పెట్టారు.ఈ మేరకు అన్ని పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సైతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్యాధికారి, గ్రామీణ నీటి సరఫరా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో మూడు శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టి , గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ,తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఇలాంటి చర్యలతో ఇప్పటి వరకు సీజనల్ వ్యాధులు పెద్దగా విజృంభించిన పరిస్తితి పెద్దగా కనిపించడం లేదు. ఇటీవల ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామంలో డయేరియా వ్యాపించడంతో మూడు శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తమై అదుపులోకి తెచ్చారు.అంతకుమించి ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా సీజనల్ వ్యాధుల ఆందోళన కనిపించలేదనే చెప్పాలి.

నీటిశుద్ధిపై ప్రత్యేక దృష్టి :

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రధానంగా తాగునీటి శుద్ధికి చాలా ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది .ఇందుకోసం జిల్లాలోని పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే అన్ని ఉపరితల జలాశయాలు జలాశయాల, భూ తల జలాశయాలు ప్రతి 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ క్లోరినేషన్ చేయడం జరుగుతుంది. ప్రతి పది వేల లీటర్లకు 20 గ్రాముల బ్లీచింగ్ తో క్లోరినేషన్ చేసి 40 నిమిషాల తర్వాత మాత్రమే ఆ నీటిని వదలడం జరుగుతుంది. ఈ ఓవర్ హెడ్ ట్యాంకులు, (ఓ హెచ్ ఆర్ యస్)భూతల (జి యల్ యస్) జలాశయాలు శుభ్రపరిచి క్లోరినేషన్ చేసిన తేదీలు అక్క రాసి తిరిగి పదహైదు రోజులకు మళ్ళీ సిద్ధం చేసే విధంగా కార్యాచరణ రూపొందించారు . అంతేకాదు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా నీటి నిలువలు ఉంటే వాటిని వెంటనే తొలగించే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇవన్నీ ఒక లెక్క అయితే ప్రతి గ్రామంలోనూ నీటి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ ల్లో నీటి పరీక్షలు చేస్తున్నారు. అందులో ఏమైనా సీజనల్ వ్యాధులు ప్రభలే కారకాలు ఏమైనా ఉంటే ఆ నీటిని నిలిపేసి ప్రత్యామ్నాయ సరఫరా చర్యలు చేపడుతున్నారు .ఒకవేళ మంచి నీరు అందుబాటులో లేకపోతే పరిస్థితి బట్టి ట్రాన్స్పోర్టేషన్ ద్వారా నీటిని అందించ నున్నారు. వీటితోపాటు వీధుల్లో పూర్వపు

గుంత కొళాయిలు ఇంకా ఎక్కడైనా ఉంటే వాటిని క్లోజ్ చేస్తున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్య :

పారిశుద్యం ప్రబళితే తద్వారా దుర్వాసనలు, దోమలు వ్యాప్తి చెంది ఎక్కువ శాతం సీజన్ వ్యాధులకు దారితీసే అవకాశం ఉండడంతో అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు .డ్రైనేజీ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం నీరు నిలువలు బయటికి వెళ్ళని ప్రదేశాలు ఉంటే ఆయిల్ బాల్స్ వదలడం,గంబోసియా చేపలను వదలడం లాంటివి చేపడుతూ గ్రామీణ పారిశుధ్య లోపం ఏర్పడకుండా చర్యలు చేపట్టారు.ఇందుకో ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటిస్తున్నారు. ఇవే కాకుండా కుటుంబాల్లో వ్యక్తిగత పరిశుభ్రత పై అధికారులు, సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 557 పంచాయతీలు ఉంటే ఇందులో 2416 గ్రామాలు ఉన్నాయి ఇటు పంచాయతీ అధికారులు, అటు వైద్య, నీటి సరఫరా అధికారులు ఈసారి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం కావడం జరిగింది. దీంతో ఇప్పటివరకు జిల్లాలో భయాందోళనకు గురి చేయని పరిస్థితి ఏర్పడింది. అయితే ఇక ముందే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశాలు కనిపిస్తుండడంతో ఈ ముందస్తు చర్యలు మరింత పటిష్టంగా అమలు చేస్తేనే ఈ ఏడాది సీజన్ వ్యాధుల నుంచి బయటపడే అవకాశాలు ఉంటాయి. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సీజన్ వ్యాధుల ఆందోళన తప్పని పరిస్థితి అవుతుంది.

నిరంతర పర్యవేక్షణ:డిపిఓ

జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో సీజన్ వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు ప్రణాళిక బద్ధంగా నిరంతరం పర్యవేక్షిస్తు న్నామని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి తెలి పారు. వర్షాకాలం కావ డంతో పారిశుధ్య లోపం ఏర్ప డినా, నీరు కలుషి తమైనా వ్యాధులు వ్యాప్తి చెందే అవకా శాలు ఉన్నా యిని కాబట్టి ఆర్ డబ్ల్యూ ఎస్,వైద్య ఆరోగ్యశాఖ లతో సమన్వయమై వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, సర్పంచ్‌ల సహకారంతో కూడా గ్రామీణ ప్రాంతాల్లో పారిశధ్య,జల శుద్ధికి, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో 15 ఆర్థిక సంఘం నిధులు కూడా రానున్నాయని ఈ నిధుల వేస్తే తాగునీటి సరఫరాకు, పారిశుద్ధ్యానికి మరింత ప్రధాన్యం ఇచ్చేందుకు వెసులు బాటు ఉంటుందని తెలిపారు.

బంగారు పతకాలు సాధించిన తైక్వాండో విద్యార్థులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో క్రీడాకారులు బంగారు పథకాలు సాధించారని సోమవారం తైక్వాండో కోచ్ పి శివాజీ పాత్రికేయులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వేకోడూరు లోని ఆర్ ఎస్ స్పోర్ట్స్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహించిన 40వ సీనియర్, 41వ జూనియర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారన్నారు.ఈ పోటీలలో ఎస్ వి కె స్పోర్ట్స్ అకాడమీకి చెందిన జూనియర్ విభాగంలో జి ఐశ్వర్య, సి మేఘన, ఎం మనోజ్, సీనియర్ విభాగంలో ఎం చైతన్య ప్రసాద్, ఏ విష్ణు, టి కృష్ణవేణి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారని శివాజీ పేర్కొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : జిల్లావ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ గురు కుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ వారికి పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సెక్యూ రిటీ వారికి ఆరు నెలలు వేతనాలు రాకపోవడం బాధాకర మని తెలిపారు. పిల్లలకు చేదోడు వాదోడుగా భద్రతగా ఉండి పనిచేస్తు న్నారని కొనియాడారు. వేతనాలు పడక పోయినా ఎప్పుడో ఒకసారి వస్తాయని విధులు నిర్వహిం చడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అలాంటి సెక్యూ రిటీ వారికి తక్షణం ఫిబ్రవరి నుంచి ఇవ్వాల్సినటువంటి పెండింగ్లో ఉన్న వేతనా లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రిమ్స్ లో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వాలని కోరారు. స్పందిం చిన జిల్లా కలెక్టర్‌గా జిల్లాలో ఉన్న సెక్యూరిటీ వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని జిల్లా డీసీఓకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే రిమ్స్ సూపర్ డెంట్ కు వెంటనే ఆరోగ్యశ్రీ డబ్బులు సిబ్బందికి ఇవ్వాలని తెలియజేశారు.

రోడ్డు ఆక్రమదారుడిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన రస్తాను ఆక్రమించుకుని తమ భూముల్లోకి వెళ్లకుండా చేస్తున్న ఆక్రమణదారునిపై తక్షణ చర్యలు చేపట్టి తగిన న్యాయం చేయాలని చింతకొమ్మ దిన్నె మండలం లింగారెడ్డి పల్లె బాధిత రైతు వెంకట సుబ్బయ్య యాదవ్ కోరారు. ఈ మేరకు సోమవారం బాధిత రైతు పాత్రికేయులకు తన పొలాన్ని పరిశీలింపజేసి తన ఆవేదన వ్యక్తం చేశారు. ఓబుల్‌రెడ్డి అనే వ్యక్తి తహసీల్దార్, ఇతర అధికారులు డీకేటీ భూమిలో ఏర్పాటు చేసిన రస్తాను ఆక్రమించుకోవడంతో తమ పొలంలోకి వెళ్లి పంటలు సాగు చేసుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నా రు. ఈ విషయంగా ఇప్పటికే స్థానిక అధికారులతోపాటు జిల్లా స్థాయి అధికారులకు విన్నవించినా కుంటి సాకులు చెబుతూ కనీసం ఈ ప్రాంతాన్ని పరిశీలించిన పాపాన పోలే దన్నారు. గతంలో ఈ విషయంగా రెవెన్యూ అధికారులు హద్దులు వేసి బోర్డులు సైతం నాటించారన్నారు. అయితే ఓబుల్‌రెడ్డి ఇవేమి పట్టించుకోక ఆక్రమించడంతో అనేక కష్టనష్టాలు ఎదుర్కొని సాగు చేసిన పంటను సైతం కోసుకునేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. ఈ విషయంగా తమకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, బాధిత రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈ నీళ్లు మాకొద్దు బాబోయ్

విశాలాంధ్ర- కడప : సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామ పంచాయతీ లంకమల్ల అభయారణ్యంలో వెలసిన నిత్య పూజ కోనలో పంచలింగాల వద్ద ఉన్న భక్తులు నీళ్లు తాగే మంచినీటి గుండాలలో ప్లాస్టిక్ వంటి పదార్థాలు పేరుకుపోయి దుర్వాసన, కంపు కొడుతున్నట్లు సోమవారం శివ భక్తులు పంచలింగాల వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం శివపార్వతుల కటాక్షం కోసం జిల్లా నలుమూలల నుండి వారి మొక్కుబడులు చెల్లించుకోవడానికి వస్తూ ఉంటారు. మంచినీటి కోనలో అపరిశుభ్రతపై శివయ్య నీ లీలలు ఎక్కడయ్యా, మాకు విష జ్వరాల సోక కుండా కాపాడప్పు శివప్పు అంటూ శివయ్య భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎండోమెంట్ శాఖ వారు స్పందించి శివ భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా కలుషిత ప్లాస్టిక్ వంటి పదార్థాలు పూర్తిగా తొలగించాలని అన్నారు.

వైసీపీ నేతల భూఅక్రమాలను బయటకు తీస్తాం

సబ్ కలెక్టర్ కార్యాలయ అగ్ని ప్రమాదం వెనుక వైసీపీ హస్తం ఉంది :రాజంపేట టిడిపి అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ అగ్నిప్రమాదం వెనుక వైయస్సార్సీపి హస్తం ఉందని తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నిప్రమాద సంఘటనపై ఆయన ఘాటుగా స్పందించి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం పెద్ద ఎత్తున భూ ఆక్రమణలకు పాల్పడ్డారని, వారి అవినీతి అక్రమాలు ఎక్కడ వెలుగులోకి వస్తాయని భావించి ఒక ప్లాన్ ప్రకారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కాల్చివేసి ఉంటారని ప్రజల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైకాపా పాలనలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భూ ఆక్రమణ లపై ప్రత్యేక బృందాలతో విచారణ చేపడుతున్నారని తెలిపారు. ఇదే సమయంలో రికార్డులు దగ్ధం చేయడం చూస్తుంటే పెద్దిరెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు మీద అనుమానాలకు తావిస్తోందని ఘాటైన స్వరంతో తీవ్రంగా విమర్శించారు. ఐఏఎస్ అధికారిని సబ్ కలెక్టర్ గా నియమించడంతోనే వైసిపి బడా నేతలు గూండాలు దుండగులు ఈ దురాగతానికి పాల్పడ్డారని ఆరోపించారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్ధం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించా రని ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా డీజీపీ ద్వారకా తిరుమల రావు, సిఐడి చీఫ్ కూడా మదనపల్లికి చేరు కుంటు న్నారని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి రికార్డు లు దగ్ధం కావడానికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. అదేవిధంగా వైకాపా నేతల భూ అక్రమాలను వెలికి తీసి గత ప్రభుత్వ పాలకుల అక్రమాలను ప్రజా కోర్టు ముందు ఉంచుతామని చెప్పారు. అగ్నిప్రమాదంలో కీలకమైన తపాలా విభాగం, 22(ఎ) విభాగం లో రికార్డులు కాలి బూడిద కావడం, 22(ఎ) విభాగంలో గౌతమ్ తేజ్ అనే అధికారి రాత్రి 11 గంటల వరకు కార్యాలయం లోనే ఉండడం చూస్తుంటే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. ఈయనపై గత ప్రభుత్వంలో అనేక ఆరోపణలు ఉన్నాయి. కాబట్టే ఉద్దేశ్య పూర్వకంగా అగ్నిప్రమాదం జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. ఐదేళ్ల కిందట నిర్మించిన కొత్త భవనంలో మంటలు ఎలా వ్యాపించాయి? గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన భూ అక్రమాల వల్లే ఈ అగ్నిప్రమాదం జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. ఏదేమైనప్పటికీ డీజీపీ సిఐడి అధికారులు ఈ ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులను పట్టుకుంటారని తెలిపారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- మున్సిపల్ కమీషనర్ వాసుబాబు

విశాలాంధ్ర-రాయచోటి : డెంగ్యూ, మలేరియా, డయేరియాపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ కమీషనర్ సి.వాసుబాబు, డాక్టర్ సాయికిర్తి, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్ తెలిపారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా సోమవారం రాయచోటి ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో నీటి నిలువలు పిచ్చి మొక్కలు లేకుండా చేసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నా రు. నీటి నిల్వ ఉంచిన డ్రమ్ముల్లో, తొట్లలో లార్వాలు ప్రబలకుండా నీటిని శుద్ధి చేసుకోవాలన్నారు. కాచిన వేడి నీటిని తాగాలన్నారు. జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉన్నట్లు అనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. వర్షాకాలం వస్తుం దని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. దోమల నుండి రక్షించుకోవడానికి దోమతెరలు తప్పకుండా వాడాలన్నారు. డైయేరియాపై జాగ్రత్తగా ఉండాలని హ్యాండ్ వాషింగ్ చేసు కోవాలని సూచించారు. కమీషనర్, వైద్య సిబ్బంది స్కూల్ పరిసరాలు పరిశీలించి బ్లీచింగ్ చల్లించారు. స్కూల్ నందు డాక్టర్ సాయికిర్తి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత, సబ్ యూనిట్ అధికారులు వై. ప్రసాద్ యాదవ్, యస్ జయ రామయ్య, మునిసిపాలిటీ మల్లికార్జున హెల్త్ సూపెర్వైసర్ నూరజహాన్,ఏ యస్ యమ్. సలీమా, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

అభివృద్ధే మా ప్రధాన అజెండా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జీవితాంతం గుర్తుండేలా అభివృద్ధే కూటమి ప్రధాన అజెండా అని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పేర్కొన్నారు. సోమవారం చిట్వేల్ మండలంలోని నాగవరం గ్రామ పరిధిలోని ఉప్పరపల్లిలో రెండు ప్రాంతాలలో 12 లక్షల రూపాయల వ్యయంతో 220 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పెండింగ్ సమస్యలపై పూర్తి నివేదికలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోయామన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేర్చడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గం రూపురేఖలు మార్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తామన్నారు. నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకుంటా మన్నారు. కూటమి నాయకులు కట్టా గుండయ్యానాయుడు,కెకె చౌదరి, బత్తిన వేణు గోపాల్ రెడ్డి,సంగరాజు రవికుమార్ రాజు,లారీ సుబ్బరాయుడు, పంతగాని నరసింహప్రసాద్, కారుమంచి సంయుక్త, గంగరాజు వెంకటేశ్వరరాజు, వరికూటి నాగరాజ, పాలవ రమణరాజు,నాగోలు అమర్ నాథ్, పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, రాజు గుంట గుత్తి నరసిం హులు, ముప్పాల రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.

నాసా - ఎన్ఎస్ఎస్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర -రాజంపేట : రాజంపేట పట్టణంలోని ఆర్. ఎస్. రోడ్డునందు వెలసిన శ్రీచైతన్య పాఠశాలలో కడప, ఏ.జి.ఎం శ్రీ రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన నాసా లో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకేపాటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జ్ఞాన అన్వేషకు నిరంతరం (శ్రీ చైతన్య- పాఠశాలలు కృషి చేస్తాయన్నారు. నాసాలాంటి గొప్ప కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనడం వల్ల శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి సాధించి అబ్దుల్ కలాం, సి.వి. రామన్, న్యూటన్ లాంటి ఎంతో మంది శాస్త్ర వేత్తలుగా రూపు దిద్దడమే నాసా లక్ష్యం అని చెప్పారు. 2023-24 విద్యాసంవత్సరానికి గాను దేశంలోనే మొదటి బహుమతి శ్రీ చైతన్య కు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపాల్ అనూష, అకడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి. బ్యాచ్. ఇన్ ఛార్జి శ్రీనివాస్, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి బాబు, నాసా ఇన్చార్జి జగన్, అనిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు ఆర్డీవో

విశాలాంధ్ర - జమ్మలమడుగు : తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడని ఆర్డీఓ పేర్కొన్నారు. సోమవారం యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మహాదానమని రక్తం ఇస్తే తరిగిపోతుందన్న ఆలోచన చేయకుండా ఆరోగ్యవంతులైన వారు ఎవరైనా కూడా రక్తం ఇవ్వవచ్చని తెలిపారు. నెహ్రూ యువజన కేంద్రం సహకారంతో కడప జిల్లా వ్యాప్తంగా వివిధ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రక్తదాన కార్యక్రమాలలో భాగంగా యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షులు ,సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సురేంద్ర (సూరి) కార్యదర్శి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో ఈనెల 24-07-2024 రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసే యువకులు ముందుకు రావాలని అధ్యక్ష కార్యదర్శులు కోరారు. ఎవరైనా రక్తం కావలసిన వారైనా రక్తం ఇచ్చే వారైనా 8886898483, 910099 5538 ఈ సెల్ నెంబర్‌కు తెలుప వలసినదిగా అధ్యక్షులు కోరారు.